www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 02 | మే | 2026 పేజీలు : 8

## వీరుల త్యాగ ఫలం కార్మిక వర్గానికి దిక్సూచి



- 8 గం. పనిదినం కోసం సాగిన పోరాటం అజరామరం
- నేటి పాలకులకు శ్రమశక్తిని దోచుకునే కుట్ర
- మేడే స్ఫూర్తితో నూతన పోరాటాలకు సిద్ధం కావాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా

**ప్రజాపక్షం/కొత్తగూడెం :** చికాగో వీరుల త్యాగఫలం ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచి అని, నాడు ఎనిమిది గంటల పనిదినం కోసం ప్రాణాలు అర్పించిన వారి స్ఫూర్తితో హక్కుల పరిరక్షణకు సమరశీల పోరాటాలు సాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా

మిగతా 2లో..

# పోరాటాలకు స్ఫూర్తి మేడే






**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రపంచ వ్యాప్తంగా అనేక పోరాటాలకు మేడే స్ఫూర్తిగా నిలిచిందని ఆ స్ఫూర్తి అనేక విజయాలకు నాంది పలికిందని సిపిఐ జాతీయ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు డా॥ కె. నారాయణ తెలిపారు. అనేక దశాబ్దాల పాటు వీరోచిత పోరాటాలతో సాధించుకున్న హక్కులు ఇప్పుడు హరించబడుతున్నాయని ఆయన ఆరోపించారు. 141వ మేడేను పురస్కరించుకుని శుక్రవారం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నెహ్రూ నగర్‌లోని పాత సిపిఐ కార్యాలయం నుండి పెవిలియన్ మైదానం వరకు ప్రదర్శన నిర్వహించారు. వైరారోడ్డు, పాత బస్టాండ్ మీదుగా ప్రదర్శన పెవిలియన్ మైదానంకు చేరుకుంది. సిపిఐ జిల్లా కాద్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ శ్రమ దోపిడీ పెరుగుతుందని కార్పొరేట్ వర్గాలకు అనుగుణంగా కార్మిక చట్టాలను సవరించడంతో ఈ పరిస్థితి దాపురించిందన్నారు. ఎనిమిది గంటల స్థానే 12 గంటల పని విధానానికి మోడీ సర్కార్ రాజ ముద్ర వేయడం శోచనీయమన్నారు. 141 ఏళ్ల క్రితం పని గంటల తగ్గింపు కోసమే పోరాడి అనేక మంది అశువులు

మిగతా 2లో..



-మోడీ కార్మిక వ్యతిరేకి
-హింసతో సిద్ధాంతాన్ని చంపలేరు
-సిపిఐ నేత డాక్టర్ కె. నారాయణ
-ఖమ్మంలో సిపిఐ మేడే ప్రదర్శన

## రైతులు ఆందోళన చెందొద్దు



-మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలి
-కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మొక్కజొన్న కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం మద్ధతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రైతులకు భరోసా కల్పించారు. కలెక్టర్ దివాకర టిఎస్ పాలేరు నియోజకవర్గం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, మధిర నియోజక వర్గంలోని చింకాని మండలం నాగులవంచ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, మధిర వ్యవసాయ మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రాలను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సుమారు రెండు లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న రావడం జరిగిందన్నారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ప్రైవేటు మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు వస్తున్నారని దీనితో కొనుగోలు కేంద్రాలపై ఒక్కసారిగా ఒత్తిడి పెరిగిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు తక్షణం అందించాలని అధికారులను ఆదేశించారు. రవాణా, హమాలీ సంబంధిత సమస్యలు తలెత్తకుండా ముందస్తు

మిగతా 2లో..

## కెసిఆర్‌ను సిఎం చేసేంత వరకు విశ్రమించం



- వారిని అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వం
- మాజీ మంత్రి పువ్వాడ

**ప్రజాపక్షం/భద్రాచలం :** కేసిఆర్‌ను ముఖ్యమంత్రి చేసేంత వరకు విశ్రమించేదే లేదని, ఆయన ఉప్పు తిని ఇష్టానుసారంగా మాట్లాడిన వారిని అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వమని బిఆర్ఎస్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీ నగరం గ్రామంలో భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు లక్ష ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చిన ఘతన కేసిఆర్ దే అన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తిచేసే క్రమంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులు ప్రాజెక్టు వాళ్ల వల్లే వచ్చిందంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు 24 గం.

మిగతా 2లో..

# పోరాటాలకు స్ఫూర్తి మేడే



(మొదటిపేజీ తరువాయి)

బాశారని ఇప్పుడు కూడా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా మరో చారిత్రిక పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని నారాయణ పిలుపునిచ్చారు. ప్రత్యర్థి పార్టీలను లక్ష్యంగా పనిచేస్తున్న మోడీకి పాలనపై పట్టు లేదని అసలు పాలనే లేదని అంతా కార్పొరేట్ సేవ మాత్రమేనని ఎద్దేవా చేశారు. కోట్లాది రూపాయలు బ్యాంకులకు ఎగవేసి విదేశాలలో కులుకుతున్న వారిని వదిలేసి నష్టాల పేరుతో బ్యాంకులను విలీనం చేస్తున్నారని నారాయణ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 10 కోట్ల మంది కోసం చేసిన ఖర్చుకు నాలుగు రేట్లు, 40 మంది దొంగలు బ్యాంకులకు ఎగవేశారని దీనిపై మోడీ స్పందించరన్నారు. మావోయిస్టుల ఏరివేత కార్యక్రమం కేవలం అటవీ ఖనిజ సంపదను కొందరికి కట్టబెట్టేందుకు మాత్రమే జరిగిందన్నారు. కటాఫ్ డేట్స్, హింస వ్యక్తులను సంహరించగలవు కానీ సిద్ధాంతాన్ని చంపలేవని నారాయణ తెలిపారు. రానున్న శాసనసభ ఎన్నికల ఫలితాల తర్వాత జమిలీ ఎన్నికలపై ప్రధాన మోడీ దృష్టిసారించే అవకాశం ఉందన్నారు. దేశంలోనే తొలిసారి పుదుచ్చేరిలో పోరాడి సి. సుబ్బయ్య నాయకత్వాన ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించడం జరిగిందని అటువంటి పోరాటాలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన జరగాల్సిన అవసరం ఉందన్నారు. జన చైతన్యమే లక్ష్యంగా పని చేయాలన్నారు. కవిత వ్యవహారం కేసిఆర్ కుటుంబ వ్యవహారమని కేసిఆర్ తెలంగాణ సెంటిమెంట్‌ను పక్కనపెట్టి తెలంగాణ వ్యతిరేకులకు అవకాశం కల్పించారని నారాయణ తెలిపారు. బిజెపి వ్యతిరేకులు చేస్తే తప్పు అనుకూలూరు చేస్తే ఒప్పు అన్న చందంగా మోడీ టీమ్ పని చేస్తుందన్నారు. తమిళనాడులో చంద్రబాబు కమ్యూనిస్టులను విమర్శించడం సరికాదని కమ్యూనిస్టులు లేని సమాజాన్ని చూడటం ఎవరి తరం కాదన్నారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా లు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌కె జానిమియా, మహ్మద్ సలాం, అజ్మీర రామ్మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, సిపిఐ నాయకులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మిడికంటి వెంకటరెడ్డి, సీతామహాలక్ష్మి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ, యానాలి సాంబశివరెడ్డి, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు తాటి నిర్మల, జాకీర్, సైదా, వరదా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ కార్యాలయంలో..

141వ మేడేను పురస్కరించుకుని ఖమ్మం బైపాస్ రోడ్డులోని సిపిఐ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఎగురవేశారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వర్లు, తాటి నిర్మల, పి. మోహన్‌రావు, పోటు పూర్ణచందర్‌రావు, ఆఫీస్ సెక్రటరీ కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వీరుల త్యాగ ఫలం కార్మిక వర్గానికి దిక్సూచి





(మొదటిపేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దినోత్సవ 141వ మేడే ఉత్సవాలు సిపిఐ, ఏఐటియూసి, ప్రజా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రధాన కూడళ్లు, హమాలీ అడ్డాలు, ఆటో స్టాండ్‌లు, భవన నిర్మాణ కార్మిక క్షేత్రాలు, యూనియన్, పార్టీ కార్యాలయాలు, గ్రామపంచాయితీ కార్యాలయాల్లో సాబీర్ పాషా ఎర్రజెండాలు ఎగురవేసి కార్మికులకు మేడే శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం పోస్టాఫీస్ సెంటర్లో నిర్వహించిన భారీ ప్రదర్శన నిర్వహించారు. జెండా ఆవిష్కరణల అనంతరం జరిగిన సభల్లో సాబీర్ పాషా మాట్లాడారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మిక చట్టాలను నీరుగారుస్తోందని మండిపడ్డారు. దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లు మార్చి కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడి సర్కార్ విధానాలు దేశ ప్రయోజాలకు విఘాతంగా మారిందని, ఇలాంటి దుర్మార్గపు విధానాలపై కార్మికులు ఐఖ్యంగా పోరాడాలని పాషా పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా 723 కేంద్రాల్లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించి చికాకో అమరుల త్యాగాలు గుర్తు చేసుకున్నామని, కార్మిక వర్గ పోరాటాలకు ఈ ఉత్సవాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాశి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళీ, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, ఎస్‌కే ఫహీమ్, కె రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, రామ్‌చందర్, పొలమూరి శ్రీనివాస్, భాగం మాధవరావు, యూసుఫ్, పిడుగల శ్రీనివాస్, ధనలక్ష్మి, కూరపాటి సుదాకర్, ధర్మరాజు, బండి నర్సింహా, జహీర్, షాహీన్, మద్దాల హరిత, దాసరి శ్రీనివాస్, అస్మత్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో ఉద్యమాలు

**-సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై పోరాడాలని సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. అరబ్ దేశాల్లో ఆయిల్ కంపెనీలపై ఆధిపత్యం కోసం అమెరికా, ఇజ్రాయిల్ ఇరాన్‌పై చేస్తున్న యుద్ధానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాడాలన్నారు. 141వ మేడే సందర్భంగా శుక్రవారం ఖమ్మం నగరంలోని కైకొండాయిగూడెం, బల్లేపల్లి, ఇండస్ట్రియల్ ఏరియా, ఎన్‌టిఆర్ సర్కిల్‌లో మేడే జెండాలను రంగారావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో రంగారావు మాట్లాడుతూ చికాగో అమరవీరులు చిందించిన రక్తంతో తడిసిన ఎర్ర జెండే మేడే జెండా అన్నారు. ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని పనికి తగ్గ ప్రతిఫలం ఇవ్వాలని, పని ప్రదేశాల్లో మెరుగైన పరిస్థితులు కావాలని, పెట్టుబడిదారుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన రోజే మేడే అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం అరబ్ దేశాల్లో ఆయిల్‌పై ఆధిపత్యం చెలాయించడానికి ఇజ్రాయిల్‌ను ఉపయోగించుకుని ఇరాన్‌పై దాడులు చేయడం దుర్మర్గమన్నారు.




టియుసిఐ జిల్లా కార్యదర్శి జి. రామయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి శిరోమణి, నగర కార్యదర్శి శోభ, పివైఎల్ జిల్లా కార్యదర్శి భరత్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, టియుసిఐ నగర కార్యదర్శి కె. శ్రీనివాస్, పేరబోయిన వెంకన్న, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందొద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాట్లు చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. నాణ్యమైన మొక్కజొన్నను మద్ధతు ధరతో రెండు మూడు రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేయాలని తెలిపారు. వాతావరణంలో మార్పుల కారణంగా అకాల వర్షపాతం వల్ల ఇబ్బందులు లేకుండా మొక్కజొన్నను ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు తూకం వేసి సురక్షితంగా నిల్వ చేయాలన్నారు. రైతులకు అధికారులు అన్ని విధాలా సహకరించాలన్నారు. అకాల వర్షాలకు ఇబ్బందులు లేకుండా ముందస్తుగా గన్నీ సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖాధికారి అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ పి. వీరాంజనేయులు, ఎదులాపురం కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ఎదులాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ అనిత, మధిర మార్కెట్ కమిటీ ఛైర్మన్ బండారు నర్సింహారావు, ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్లు రాంబాబు, వినయేందర్‌రెడ్డి, బాబ్జీ ప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను సిఎం చేసేంత వరకు విశ్రమించం

(మొదటిపేజీ తరువాయి)

పాటు విద్యుత్ ఇచ్చిన ఘనత కేసిఆర్‌దే నని, కరోనా సమయంలో కూడా రైతులు పండించిన ప్రతీ గింజను అప్పటి ప్రభుత్వం కొన్నదని పువ్వాడ చెప్పారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు ఏమయ్యాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చలేని వారు కేసిఆర్‌పై నిందుల మోపుతూ కాలం వెళ్లదీస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళిబంధు, రైతుబంధుకు రామ్‌రామ్ చెప్పిందని, ఈ మాట ఎన్నికల్లో సభల్లో కేసిఆర్ చెప్పారని అజయ్ గుర్తు చేశారు. తెలంగాణకు మళ్లీ మంచి రోజులు రావాలంటే కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఏ రేగా కాంతారావు, సీనియర్ నాయకులు మానె రామకృష్ణ, రావులపల్లి రామ్ ప్రసాద్, శ్రీనివాసరాజు, ప్రమోద్ కుమార్, మాజీ ఎంపిపి రేసు లక్ష్మి, ఆకోజ్ సునీల్ కుమార్, పూర్ణ చంద్రరావు, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పండుగ మేడే : ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/వైరా:** 141వ కార్మికుల దినోత్సవం సందర్భంగా వైరాలో నాల్గో వార్డులో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో జరిగిన కార్మికుల దినోత్సవం వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ఐడియా అంటే కార్మికుల పండుగ అని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకుంటుందని, చట్టాలను సైతం రద్దు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటనర్సిరెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మార్కెట్ ఛైర్మన్ బోళ్ళ గంగారావు, కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, వేముల రత్నాకర్, పాణ్యం భాస్కర్, దార్న రాజశేఖర్, పాలేటి నర్సింహారావు, మచ్చా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మేడే సందర్భంగా ఐఎన్‌టియుసి ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం 141వ మేడే సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు పాల్వంచ కృష్ణ ఆధ్వర్యంలో 28 ఆటో అడ్డాలలో ఐఎన్‌టియుసి జెండాలను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్‌చౌదరి, ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు, కార్పొరేటర్ కమర్తపు మురళీ పాల్గొని జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మమ్మి వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, నాయకులు భద్రం, ఎస్‌వి రమణ, వీరేందర్‌రెడ్డి, సైదులు, మైసా ఆంజనేయులు, రఫీ, సలీం, లక్ష్మి నారాయణ, ముల్లర్, పండు, కృష్ణమాచారి, శేఖర్, అబ్దుల్, జాని, అడ్డాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

# చికిత్సపొందుతూ దీక్షిత మృతి

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ఖమ్మం పట్టణంలో సంచలనం సృష్టించిన మీస్టరీ మర్డర్స్‌లో బాధితురాలైన కణతాల రాము చిన్న కుమార్తె దీక్షిత శుక్రవారం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. కుటుంబంలో చోటుచేసుకున్న కలహాలతో ఏప్రిల్ ఇరవై మూడున మామిళ్లగూడెం సాయిబాబా గుడి సమీపంలో నివసిస్తున్న యూట్యూబ్ విలేకరి కణతాల రాము, అతని పెద్దకుమార్తె దివ్యనైని అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన విషయం తెలిసిందే. మృతుడిపై గాయాలు ఉండటంతో భార్య రమ్య భర్తను, పెద్దకూతురిని కొట్టి హత్య చేసి ఉంటుందని పోలీసులు అనుమానించి దర్యాప్తు చేస్తున్న క్రమంలో తనపై అనుమానం రాకుండా ఉండేందుకు భర్య రమ్య ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా బుధవారం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొదుతూ మృతి చెందింది. ఈఘటనలో చిన్నకూతురుకి సైతం గాయాలు కావడంతో పాప ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతోంది. నలుగురు కుటుంబ సభ్యుల్లో ముగ్గురు చనిపోవడంతో అనాథగా మిగిలిన దీక్షిత శుక్రవారం మృతిచెందడంతో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. రాము సోదరుడి ఫిర్యాదుతో దర్యాప్తు ప్రారంభించిన టూటౌన్ పోలీసులకు రమ్య కోలుకుంటే అసలు నిజం వెలుగులోకి వస్తుందని భావించారు. కాని ఆమె మరణంతో ఆరోజు జరిగిన ఘటనకు ఎవరు కారణం..అసలు ఏమి జరిగింది. అవి హత్యలా లేక అత్మహత్యల అనే అనుమానాలు ప్రశ్నగానే మిగిలిపోయ్యాయి. చివరికి దీక్షిత చనిపోవడంతో కేసు దర్యాప్తు మరింత జాప్యం జరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఏదిఏమైనా కుటుంబం మొత్తం వారం రోజుల వ్యవధిలో అందరూ చనిపోవడంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులు

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల**



**ప్రజాపక్షం/చింతకాని :** కార్మికులు, కర్షకుల హక్కులను నేడు దేశాన్ని పాలిస్తున్న పాలకులు కాలరాస్తున్నారని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి అన్నారు. మేడే సందర్భంగా చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జమ్ముల మాట్లాడుతూ 8గంటల పని విధానం కావాలని అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చేసిన పోరాటం యావత్ ప్రపంచానికి దిక్సూచి గా మారిందని మేడే అమరవీరుల పోరాటం ఫలితంగానే నేడు ప్రపంచ వ్యాప్తంగా 8 గంటల పనివిధానం అమలులోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. నేడు కేంద్రంలో మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లను మార్చి తిరిగి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా తయారు చేసే విధాలనాలను తీసుకువస్తుందన్నారు. సీపీఐ ఎల్లప్పుడూ కార్మిక పక్షాన అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్ర బాబు, పావులూరి మల్లిఖార్జున్ రావు, ఏఐకేఎస్ మండల కార్యదర్శి పదిమల వెంకటనర్సయ్య, నాయకులు దమ్మాలపాటి రవీంద్ర, చాట్ల రమేష్, కోపెల విజయ్, షేక్ చిన్న జాన్, చాట్ల సైదులు, ఏపూరి నర్సయ్య, కొమ్ము పిలిప్, పదిలోజు వెంకటేశ్వర్లు, పంది శేఖర్, మాజీ సర్పంచ్ చాట్ల సురేష్, వజీర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు నిర్మిద్దాం



**ప్రజాపక్షం/చింతకాని :** అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధాలనలపై ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐ పార్టీ చింతకాని మండల కార్యదర్శి దూసరి గోపాలరావు అన్నారు. మేడే సందర్భంగా చింతకాని మండల వ్యాప్తంగా వాడవాడలా మేడే 141వ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నేరడలో జరిగిన కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు జెండా ఆవిష్కరించారు. ఈ సదర్భంగా జరిగిన సభలో గోపాలరావు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను అవలంభించేందుకు కుట్ర పనుప్నతుందన్నారు. బీజేపీ ప్రభుత్వంలో మహిళలు, పేద మద్యతరగతి ప్రజల మీద దాడులు పెరిగి ప్రజలపై అనేక భారాలు మోపుతుందన్నారు. మేడే అమరవీరులు సాధించిన 8గంటల పని విధానానికి తూట్లు పొడుస్తూ 12 గంటలు పనిచేయాలని కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వంపై ఉద్యమిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు గోగుల ఆది, గోనుగుంట్ల వెంకన్న, శాఖ కార్యదర్శి దస్తగిరి, మట్టా నవి, జగ్గమ్మ, అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా మేడే వేడుకలు

**జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాగమయి**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి పట్టణంలోని కిష్టారం ఓసీ, తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన 141వ మేడే వేడుకల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. కిష్టారం ఓసీలోని మహాలక్ష్మి క్యాంపులో సింగరేణి ఓబీ కార్మికులతో కలిసి మేడే జెండా ఆవిష్కరించారు. అనంతరం వేంసూరు రోడ్డులోని తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణ, మండల తాపీ వర్కర్స్‌తో కలిసి మేడే దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కార్మికుల శ్రమ దేశ సంపద సృష్టికి మూలమని, తమ శ్రమతో సమాజాన్ని నిర్మించి దేశ పురోగతికి బాటలు వేస్తున్న శ్రామికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల కష్టసుఖాల్లో, ఆరోగ్య, భద్రత విషయాల్లో నిత్యం కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేగా తాను తోడుగాఉంటామని భరోసా ఇచ్చారు. సత్తుపల్లి మున్సిపాలిటీ ద్వారా వెంసూర్ రోడ్ తాపీ వర్కర్స్ యూనియన్ భవన ఆధునీకరణ కోసం రూ.3,50,000 నిధులు విడుదల చేసినట్లు ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కవచంగా ఉంటుందని, నిత్యం తోడుగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమల్ పాషా, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, కిష్టారం సర్పంచ్ నరకళ్ళ రాజేశ్వరి అప్పారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదే చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, కౌన్సిలర్లు, ఎన్‌సీసీ అధ్యక్షులు అలవాలా కరుణాకర్, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కజొన్న దగ్ధం



**ప్రజాపక్షం/చింతకాని :** కొందరి రైతుల నిర్లక్ష్యం మరి కొందరి రైతుల ఆరుగాలం శ్రమ బుగ్గి పాలవుతుంది. శుక్రవారం చింతకాని మం డలంలోని పలు గ్రామాల్లో అన్నదాతలు ఆరుగాలం శ్రమించి పండించిన మొక్కజొన్న పూ ర్తిగా అగ్నికి ఆహుతైంది. మండలంలోని తిమ్మినేని పాలెం, బస్వాపురం , లచ్చగూడెం ,చింతకాని గ్రామాల్లో కొందరు మొక్కజొన్న దంటుకు నిప్పు పెట్టగా మధ్నాహ్న సమయంలో వీచిన వడగాలలకు అగ్ని గ్రామాల్లోకి ఎగబాకింది. లచ్చగూడెంలో రైతు వంకాయలపాటి కృష్ణకు చెందిన 2ఎకరాల పామాయిల్ తోట దగ్ధదమైంది. తిమ్మినేనిపాలెం , నర్సింహాపురం, బస్వాపురం, చింతకాని గ్రామాల్లో సైతం పలువురి రైతుల మొక్కజొన్న పంట పూర్తిగా ధ్దమైంది. చింతకాని మండల కేంద్రంలో పొలాల్లోని మంటలు వేగంగా వ్యాప్తి చెందడంతో ఎంఆర్‌వో ఆఫీస్ కాలనీలోకి మంటలు వేగంగా వ్యాపించాయి. సమీపంలోని దుకాణంలోకి మంటలు వ్యాపించి దుకాణం దగ్ధమైంది. సమీపంలోని పెట్రోల్ బంక్ , విద్యుత్ సబ్ స్టేషన్‌లోని మంటలు వ్యాపించే సమయంలో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తప్పింది. చింతకానికి చెందిన దేశబోయిన వెంకటేశ్వర్లు తన పొలంలో దుక్కి దున్ని ట్రాక్టర్‌ను అక్కడే ఉంచి ఇంటికి వెళ్ళడంతో మంటలు అంటుకుని ట్రాక్టర్ పూర్తిగా దగ్ధమైంది.

# కల్లూరులో ఘనంగా మేడే




**ప్రజాపక్షం/కల్లూరు:** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కల్లూరులో కార్మికులు కార్మిక జెండాలను కార్మిక ఏఐటీయూసీ ప్లే కార్డులతో జాతీయ రహదారిపై మేడే వర్ధిల్లాలి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.. ప్రపంచ శాంతి వర్ధిల్లాలి.. ఏఐటియుసి జిందాబాద్.. అంటూ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే ప్రత్యేకతను జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు వివరించారు. మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మే డే ప్రత్యేకతను చాటారు. మే డే కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ కార్మిక సంఘ నాయకులు ఊడల కృష్ణమూర్తి, వజీర్ మియా, ప్రకాష్ ,చిన్న, మునిరాజ్, సుధాకర్ యశోద గ్రామపంచాయతీ కార్మిక సంఘ నాయకులు రాజశేఖర్ ,మల్లేష్, అశోక్, మధ్యాహ్న భోజన సంఘ నాయకురాలు ఖమ్మంపాటి వెంకటలక్ష్మి , పాఠశాల స్వీపర్ల సంఘ నాయకులు కుమారి, మల్లయ్య ,హమాలీ సంఘ నాయకులు అప్పారావు, ఆసుపత్రి కార్మిక సంఘ నాయకులు వంశీ, ప్రమోద్ ప్రభుత్వ కార్యాలయాల స్లీపర్ల సంఘ నాయకురాలు సుగుణ, వివో ఏల సంఘ నాయకురాలు వేము నాగమణి పాల్గొన్నారు. అనంతరం మేడే శుభాకాంక్షలు ఒకరు నొకరు తెలుపుకున్నారు.

# చారిత్రాత్మక చైతన్య దినం మేడే

**- సిపిఐ మండల కార్యదర్శి యంగల**



**ప్రజాపక్షం/ బోనకల్ :** చారిత్రాత్మక చైతన్య దినమే మేడే అని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని రాయన్నపేట తూము ప్రకాశరావు భవన్, అంబేద్కర్ సెంటర్‌లలో 141వ మేడే కార్మిక దినోత్సవాన్ని సిపిఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్‌తో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు. 19వ శతాబ్ధంలో పరిశ్రమలల్లో పనిచేసేందుకు అసంఖ్యాకంగా కార్మికులు అవసరం ఏర్పిడిందని, పెట్టుబడిదారులకు శ్రామికులతో బానిసల్లాగా పనిచేయించి అధిక లాభాలు పొందే వారని అన్నారు. కనీసం వసతులు, తిండి, బట్ట, నివాసం వంటివి కల్పించకుండా కనీసం రోజుకు 16 నుండి 20గంటలు పనిచేయించే వారని తెలిపారు. పని స్థలంలో సరైన గాలి, వెలుతురు ఉండేవి కావని, దాంతో కొందరు కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయే వారని అన్నారు. ఈ పరిస్థితికి భిన్నంగా శ్రమదోపిడి నుండి బయటపడేందుకు రక్తం చిందించి పోరాడి సాధించుకున్న రోజు మేడే అని అన్నారు. చికాగో నగరాన ఎనిమిది గంటల పని విధానం కోసం ఎర్రజెండా కోట్లాడేదని, దీనిని కార్మికులు ప్రజలు మరిచిపోకూడదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, అటువంటి ప్రభుత్వాలు కూలిపోక తప్పదని హెచ్చరించారు. బానిసలను విముక్తి చేయడమే ఎర్ర జెండా కర్తవ్యమన్నారు. కార్మికులు శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ ఎనిమిది గంటల పనిదినం అమలులోకి రావడం జరుపుకునే పండుగే కార్మికుల దినోత్సవమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచంద్రరావు, మండల కార్యవర్గ సభ్యులు బొమ్మినేని కొండలరావు, బొమ్మినేని నాగేశ్వరరావు, తూము కోటయ్య, మహిళా నాయకురాలు మరీదు ఈశ్వరమ్మ, సొసైటీ డైరెక్టర్ మరీదు వెంకటేశ్వర్లు, సత్యం, తోటపల్లి సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** 141వ మేడే సందర్భంగా సత్తుపల్లి పట్టణ, మండలంలోని వివిధ కార్మిక అడ్డాల వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి మండలం తుంబూరు, గంగారం, ఎస్ ఎస్ పాలెం, కిష్టారం, రేజర్ల తదితర గ్రామాల్లో హమాలి వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్మిక నాయకులు నిమ్మటూరి, దండులు మాట్లాడారు. మే డే స్ఫూర్తితో కార్మిక ఐక్యతను చాటుతూ పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఏఐటీయూసీ నాయకులు, హమాలి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని మొలుగుమాడు, భీమవరం, మీనవోలు, బంజర, రామపురం, వెంకటాపురం, మామునూరు, గుంటుపల్లిగోపవరం వివిధ గ్రామాల్లో సిఐటియు, సిపిఎం పార్టీ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మేడేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దూదిగం బసవయ్య, గంతాల నాగేశ్వరరావు, సుధారాణి, పసాల జార్జి, కుర్ర వెంకటరామయ్య, నక్కా పుల్లారావు, లాల్, పాకిర్, హిమ్మమ్, శ్రీను, బేతు శ్రీను పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల కేంద్రంతోపాటు తనికెళ్ల, తుమ్మలపల్లి, అమ్మపాలెం, చిన్నగోపతి తోపాటు అన్ని గ్రామాల్లో మేడే వేడులను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సబ్యులు యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సబ్యులు దొండపాటి రమేష్, సిపిఐ మండల కార్యదర్శి గడల భాస్కర్‌రావు, నాయకులు స్వర్ణ రమేష్, తోటపల్లి సీతారాములు, తండు సోమయ్య, గొడ్డుగొర్ల శ్రీను, గొడ్డుగొర్ల రాంబాబు, షేక్ సైదులు, కొమ్మిన్ని నరసింహారావు, అడపా బాబు, యాసా వెంకటేశ్వర్లు, తనికెళ్ల సర్పంచ్ గడల కళావతి, లేడిడోయిన గోపాల్‌రావు, కొణపర్తి విష్ణుమూర్తి, బాసా వెంకటేశ్వర్లు, బాణోత్ రామయ్య, లేడిబోయిన సైదులు, బెజవాడ రాంబాబు, పసుమర్తి శంకర్రావు, కాల్వకట్ల ప్రసాద్, చింతల ఆదినారాయణ, పుట్టా సత్యనారాయణ, పందిళ్ల గోపయ్య, నోముల సయ్యద్‌బాబు, రేణుక, తోటపల్లి వెంకటేశ్వర్లు, గొడ్డుగొల్ల రాములు, యాదగిరి, సీతమ్మ, రమాదేవి, నాగరత్నం, గడ్డం లక్ష్మయ్య, నాగులు, రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**ప్రజాపక్షం/ బోనకల్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే శుక్రవారం మండల కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయం వద్ద జిల్లా మాజీ రైతు సంఘం అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, జిల్లా తెలుగు యువత కార్యదర్శి మైనేని రవికుమార్, మండల ఉపాధ్యక్షులు మరీదు బరకయ్య,మండల నాయకులు గంపల శ్రీనివాసరావు, రావూరి మంగయ్య, కంచేటి వెంకటేశ్వర్లు, సంద్ర ప్రసాద్, మామిళ్ళ కొండలరావు, గంగూరి రాఘవరావు, ఆలేటి చంద్రయ్య, పర్సనబోయిన వీరన్న, తాటి సైదులు, కనపర్తి శిరీష, మల్లెబోయిన రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 141వ మేడే వేడుకలు

**- కామంచికల్, రామన్నపేటలో అట్టహాసంగా వేడుకలు**





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలంలోని సిపిఐ గ్రామాలలో 141వ మేడే(అంతర్జాతీయకార్మికులదినోత్సవం) శుక్రవారం ఘనంగా జరిగింది. కామంచికల్, రామన్నపేటలో ఎర్రజెండాల రెపరెపల నడుమ వేడుకలను ఆ ప్రాంత సిపిఐ శాఖలు ఘనంగా నిర్వహించాయి. అలాగే పల్లె గూడెం గ్రామంలో గ్రానైట్స్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గోకినపల్లి రామ్మూర్తి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాటివారు గూడెం నుంచి ప్రారంభమైనా ర్యాలీ కామం చికల్, ముత్యాలగూడెం మీదుగా పూర్త య్యింది. ఈ ర్యాలీలో మహిళలు, యువకులు, సిపిఐ పార్టీ కార్యకర్తలు ఎర్రజెండాలు చేబూని అత్యంత ఉత్సాహ పూరితంగా ప్రదర్శనలో పాల్గొన్నారు. గూడూరుపాడులో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, ఆయా కూడలిలో పార్టీ సీనియర్ నాయకులు నువ్వుల వెంకటకృష్ణారావు, కాలింగ మోహన్‌రావు, చెరుకూరి ఉపాజి, గుంద్ర లక్ష్మి తో పాటు పలువురు నాయకులు పతాకఆవిష్కరణలు కావించారు. ఈ వేడుకల ఆద్యాంతం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమాలలో జంగాల ఉపేందర్, గ్రామ శాఖ కార్యదర్శి షేక్ షాహిన్, సహాయ కార్యదర్శి దేవరపల్లి వెంకటకృష్ణ, మహిళా సమాఖ్య నాయకురాలు గుంద్ర భరత్, దాసరి సత్యనారాయణ, సిపిఐ మండల నాయకులు పెల్ల నరసింహారావు, సత్తి రేణుక, సత్తి రవి, తూము సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గుండాలలో మేడే వేడుకలు..



**ప్రజాపక్షం/గుండాల :** మండల కేంద్రంలో సిపిఐ పార్టి ఆధ్వర్యంలో 141వ కార్మిక దినో త్సవం మేడే వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. పార్టి మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ సాయనపల్లి , గుండాల మండలకేం ద్రంలో ఎర్రజెండాను ఆవిష్కరింపచేసి కార్య క్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్, ఎస్కె సాహెబ్ ,గంగాధరి రాజయ్య, సనప చందు, సతీష్, మల్లేష్, నాసీర్, పవన్, హరీష్ పాల్గొన్నారు.

**న్యూడెమోక్రసి ఆద్వర్యలో మేడే వేడుకలు.**

ప్రపంచ కార్మికుల దినోత్సవం 141వ మేడే వేడుకలను ఆ పార్టి ఆద్వర్యంలో గుండాల, కాచనపల్లి , చెట్టుపల్లి, జెగ్గుతండాలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇఫ్టు జిల్లా నాయకులు వై వెంకన్న, బచ్చల సారయ్య, బొర్ర వెంకన్నమాట్లాడారు. సర్పంచి సీతారాములు, పర్శిక రవి, గడ్డం లాలయ్య, పెంటన్న, ఉపెందర్, జర్పుల కిషన్, అటికం శేఖర్, మల్యాల మల్లేష్, లాలయ్య, శ్రావన్, సీతయ్య, చింతా నర్సయ్య, తాటి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 141వ మేడే వేడుకలు



**ప్రజాపక్షం/కూసుమంచి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కూసుమంచి మండల సమితి ఆధ్వర్యంలో గైగొల్లపల్లి, ఎస్సీ కాలనీ, లాల్‌సింగ్ తండా, తుమ్మల తండాలో 141వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా లాల్ సింగ్ తండాలో సిపిఐ మండల కార్యదర్శి భూక్య నరసింహ జెండాను ఎగరేసి, మాట్లాడుతూ 1886 చీకాగో నగ రంలో 8గంటల పని దినం కోసం జరిగిన పోరాటాలు ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాల గుర్తుగా ప్రతి ఏటా మే 1న ప్రపంచ కార్మికుల దినోత్సవం జరుపుకోవడం జరు గుతుందన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సంఘ బత్తుల ఉపేంద్రరెడ్డి, కత్రోజ్ పాండురంగ చారి, జిల్లా సమితి సభ్యులు గుండెపోగు మల్లేష్, కూసుమంచి మండల సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, గైగోల్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి తెలు పిచ్చయ్య, లాల్‌సింగ్ తండా గ్రామ శాఖ కార్యదర్శి భూక్య శ్రీకాంత్, భూక్య ప్రసాద్, భూక్య ప్రశాంత్, భూక్య వీరన్న, జిల్లా నాగయ్య, గుండెపంగు మధు, తుమ్మల తండా గ్రామ శాఖ కార్యదర్శి భూక్య మంగ్య, వెంకటేష్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ప్రపంచ కార్మిక ఉద్యమాలు, అమరుల త్యాగం ఫలితంగా వచ్చిన కార్మిక సంక్షేమ చట్టా లని 75 ఏళ్లపాటు దేశంలో అమలు చేస్తూ ముందుకు పోతున్న నేపథ్యంలో మేడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలని రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ తెచ్చి 12గంటలు పని అమలు సమ్మె హక్కుల లేకుండా చెయ్యటం, పనికి తగిన వేతనం లేదు, పర్మినెంట్ ఉద్యోగం లేదు. పీఎఫ్, గ్రాట్యుటీ, ఈఎస్ఐ, పెన్షన్ లేకుండా మోదీ ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చానరు అని ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. శుక్రవారం ములకలపల్లి మండలంలో మేడే జెండా ఆవిష్కరణ హమాలీ, బిల్డింగ్, జీపీ వర్కర్స్, సిపిఐ శాఖలో జెండాలు ఎగుర వేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నరాటి రమేష్, పువ్వాల లలితారావు, అనుముల సాయి, వీరు నాయక్, ఎస్‌కే జబ్బార్, నరికికంటి పుల్లారావు, మిర్యాల వెంకన్న, వెంకటరెడ్డి, నజీర్, మస్క్ రెడ్డి, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుని రక్తంతో ఎరుపెక్కిన జెండానే ఎర్రజెండా

**ఘనంగా సిపిఐ ఆధ్వర్యంలో 141 మే డే ఉత్సవాలు**



**ప్రజాపక్షం/మణుగూరు:** మేడే ఉత్సవాలను సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మణుగూరు మండలం, పట్టణంలో పెద్ద ఎత్తున 141 వ మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామ గ్రామాన బస్తీలలో, శాఖలలో, కార్మిక వాడల్లో మేడే జెండాలను సుమారు 50 జెండాను ఎగరవేశారు. బొగ్గు ముఠా రజబ్ అలీ కార్యాలయం ముందు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి మేడే జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886లో అమెరికా దేశం చికాగో నగరంలో ఆనాడు కార్మికులను వెట్టి చాకిరి చేపిస్తా ఉంటే 16 గంటల పని విధానాన్ని తీసివేయాలని 8 గంటల పని విధానాన్ని కొనసాగించా లని డిమాండ్ తోటి చికాగో నగరంలో పెద్ద ఎత్తున కార్మికులు నిరసన ఆందోళన పాల్గొంటే దానిమీద జరిగినటు వంటి కాల్పులు ఆందోళ నలో అనేకమంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. వారి రక్తంతో రక్తతర్పణతో ఆనాడు అంతర్జాతీయంగా కార్మికులకు మద్దతుగా ఆందో ళన కొనసాగాయి. ఆటో యూనియన్ ఏఐటీయూసీ కార్యాలయం దగ్గర మేడే జెండాను మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కు మారి ఎగరవేయగా, గుమస్తాల సంఘం కార్యాలయం ముందు ఏఐటీ యూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీ నారాయణ మేడే జెండాను ఎగర వేయగా సిపిఐ కార్యాలయం మీద మేడే జెండాను మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ ఎగరవేశారు. సమితి సింగారం పంచా యతీ పరిధిలో సిపిఐ మండల కార్యదర్శి జక్కుల రాజబాబు ఎగరవే యగా, పాత పోలీస్ కాలనీలో ఏఐటియుసి మణుగూరు మండల కార్య దర్శి గడ్డం వెంకటేశ్వర్లు మేడే జెండాను ఎగరవేశారు. మణుగూరులో ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల భిక్షం జెండా ఎగరవేయగా, రామానుజవరం గ్రామంలో సర్పంచ్ బానిస కల్పన జెండా ఎగరవేయగా, సాంబయ్య గూడెం గ్రామంలో సర్పంచ్ చీడం ఉషారాణి జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎస్కే సర్వర్, జిల్లా సమితి సభ్యులు సొందే కుటుంబ రావు, మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు, మాజీ సర్పంచ్ బాడిస సతీష్, ఉప సర్పంచ్ పులిగిల్ల రమేష్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల భిక్షం, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, చింతల దశరథం, కొత్తపల్లి సీతారాములు, ఆధార్ ఎస్వి నాయుడు, కన్నెబోయిన ప్రసాద్, గుమస్తా సంఘం ఆర్గనైజింగ్ కార్య దర్శి రఘువరన్, భీమరాజు కృష్ణ, బొగ్గు ముఠా సంఘం కార్యదర్శి యాకూబ్, శ్రీకాకుళం వీరమల్లు, లింగస్వామి, ఆటో యూనియన్ అధ్యక్షులు ఎం ఏ రాజు, మహిళా సమైక్య మండల కార్యదర్శి బోలగాని సమ్మక్క, కోడిమెల సుజాత, ఎస్డి ఉమర్, బోసెట్టి సంపత్, పడిదల పగ దయ్య, నోముల రవి, రామారావు, యనమల సుధాకర్, సదానందం, మంద కోటి కాంతారావు, మండల రమేష్, రుణావత్ మంగమ్మ ,అలి వేలు, రామకోటి కనతాల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉసిరికాయలపల్లిలో ఘనంగా మేడే వేడుకలు



**ప్రజాపక్షం/కారేపల్లి:** ఉసిరికాయలపల్లి గ్రామంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు కలిసి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఎర్రజెండాలు, తోరణాలతో అలంక రించిన అమరవీరుల స్తూపం వద్ద కార్మికుల దినోత్సవ స్ఫూర్తి ప్రతిబింబించింది. ఈసంద ర్భంగా కార్మికులు హక్కుల కోసం, సమసమాజ స్థాపన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా హాజరైన సిపిఐ నాయకులు బోడ భద్రూనాయక్ జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్ర మంలో పార్టీ సీనియర్ నాయకులు రెడ్డబోయిన , రవియాదవ్, ఇస్లావత్ అమృనాయక్, లాకా వత్ కిషన్, రెడ్డబోయిన సైదులు, రాచబండి నాగేశ్వరరావు, గొల్లమందల రాములు, చీమ నాగే శ్వరరావు, పచ్చిపాల పుల్లయ్య, వసంత , రెడ్డబోయిన పద్మ, తదితరులు పాల్గొన్నారు.

**సింగరేణిలో మేడే జెండా ఆవిష్కరణలు...**

సింగరేణి మండలంలోని పలు గ్రామాలలో సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో 141వ మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణలు జరిగాయి. మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ , మడం పల్లి తదితర ప్రాంతాల్లో జెండాలు ఎగురవేశారు. మాదారంలో ముక్తి నాగేశ్వరరావు జెండా ఆవి ష్కరించగా, గూగుల్ తేజ నాయక్ కార్మికులు, రైతులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు.

## కారేపల్లిలో ఘనంగా మేడే వేడుకలు



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాజీ మల్లయ్యగూడెంలో ఆటో, మోటార్ సైకిల్ ర్యాలతో పాటు కారే పల్లి, మాదారం, ఉసిరికాయలపల్లి తదితర గ్రామాల్లో ఎర్రజెండాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా పోరాడి సాధించిన హక్కులను కాపా డుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వ్యతిరేకించాలని పిలుపుని చ్చారు. కార్మికులు పోరాడకపోతే బానిసత్వం తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అమర వీరులకు నివాళులు అర్పించారు.

## ఆళ్లపల్లి మండలంలో ఘనంగా మేడే ఉత్సవాలు




**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామా లలో జెండా ఆవిష్కరణలు చేపట్టారు. కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపిపి రేసు ఎల్లయ్య హాజరై మాట్లాడారు. మేడే కార్మికుల హక్కుల కోసం జరిగిన పోరాటాల ఫలితమని, కార్మికులు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్ర మంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు.

## అశ్వాపురంలో ఘనంగా 141వ మేడే వేడుకలు



**ప్రజాపక్షం/అశ్వాపురం:** సిపిఐ, ఏఐటి యూసి ఆధ్వర్యంలో 141వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అశ్వాపురం, గొల్ల గూడెం, మొండికుంట, చింతిర్యాల, అంబే ద్కర్ నగర్, గౌతమీనగర్ తదితర ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు చేపట్టారు. ఈసంద ర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ మాట్లాడుతూ కార్మికుల రక్త త్యాగాలతో సాధించిన ఎనిమిది గంటల పని హక్కు మేడే ద్వారా సాధ్యమైం దని గుర్తు చేశారు. చికాగో అమరవీరుల త్యాగాలే నేటి కార్మిక హక్కులకు పునాది అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 141వ మేడే ఉత్సవాలు



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి వూకే నారాయణ ఆధ్వర్యంలో 141వ మేడే ఉత్స వాలు మేదరమెట్ల రామయ్య స్మారక స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. నాయకులు, ప్రజాప్ర తినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వూకే నారాయణ మాట్లా డుతూ కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పినపాకలో ఘనంగా మేడే వేడుకలు

**ప్రజాపక్షం/పినపాక:** భారత కమ్యూనిస్టు పార్టీ భవనం ముందు మేడేను పురస్కరించుకొని సిపిఐ మండల కార్యదర్శి తోగటి కుమార్ జెండాను ఆవిష్కరించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లా లని నినాదాలు చేస్తూ స్వీట్లు పంచి పెట్టారు. ఈకార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పత్తిపాటి నాగేశ్వరరావు, గడ్డం మనోహర్ చారి, పసుపులేటి విజయలక్ష్మీ , చెన్నయ్య, సర్వేష్, పోలబోయిన సాంబయ్య పద్మనాభ రాజు, సహాయ కార్యదర్శులు కారం రమేష్, కప్ప వెంకటేశ్వర్లు, జిల్లా టిడిపి నాయకులు ధర్మరాజు శంకర్, ఆటో యూనియన్ సభ్యులు, హమాలీలు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా మే డే వేడుకలు

**చికాగో అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి.. సిపిఐ పిలుపు..**
**నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కోసం ఉద్యమాలు..**
**కార్మిక వర్గం డిమాండ్..**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** 141వ మేడే సంద ర్భంగా సత్తుపల్లిలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వ ర్యంలో భారీ వేడుకలు జరిగాయి. కార్మికులు భారీ ర్యాలీలు, జెండా ఆవిష్కరణలతో చికాగో అమరవీరుల స్ఫూర్తిని స్మరించుకున్నారు.

**సిపిఐ లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా పోరాటం...**

సిపిఐ ఆధ్వర్యంలో లలిత కుమార్ హాస్పిటల్ రోడ్డు వద్ద జెండా ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడారు. 1886లో చికాగో నగరంలో ఎనిమిది గంటల పనిదినం కోసం వేలాది మంది కార్మికులు రక్తం చిందించారని, అప్పుడే ఎర్రజెండా పుట్టిందని గుర్తుచేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం బ్రిటిష్ కాలం నుండి సాధించు కున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆయన విమ ర్శించారు. రానున్న కాలంలో చికాగో అమర వీరుల స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దు కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపుని చ్చారు. జేవీఆర్ ఓసీలో సముద్రాల సుధాకర్ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ ఎర్రజెండాను కాపాడుకోవడమే మేడే అమరవీరులకు ఇచ్చే నివాళి అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్రజెండా లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా మరిన్ని పోరాటాలకు సిద్ధమవుతుందన్నారు. ఆర్టీసీ డిపో వద్ద ఎస్‌వి స్ఎన్ మూర్తి, హాస్పిటల్ కార్మికుల వద్ద తడికమళ్ళ దానియేలు, సింగరేణి క్వార్టర్స్ వద్ద నరసింహారావు, సిద్ధారం రోడ్డు వద్ద నాగేశ్వర రావు, లోకల్ ఆటో యూనియన్ వద్ద కేశవ రావు జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, టౌన్ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, సింగరేణి, ఆర్టీసీ, బిల్డింగ్, ఆటో, ఫుట్‌పాత్ యూనియన్ నాయకులు, వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

**సిపిఎం కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తున్న మోడీ...**

సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం, గోల్డ్ స్పాట్ కంపెనీ వద్ద జెండా ఆవిష్కరణలు జరిగాయి. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. టింబర్ యార్డ్‌లో జరిగిన ముగింపు సభలో డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మొరంపూడి పాండురం గారావు మాట్లాడారు. మోడీ సర్కార్ కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తూ సామాన్య ప్రజ లను నడ్డి విరిచే విధంగా వ్యవహరిస్తోందని, 70 నుండి 90 గంటల పని విధానాన్ని అమలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చే ఆలోచనను విరమించుకోవాలని, 8 గంటల పనిని 7 గంటలకు, 6 రోజుల పనిని 5 రోజు లకు కుదించాలని డిమాండ్ చేశారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు పోరాటాలకు ఉద్యమ బాట పట్టాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రావుల రాజబాబు, మోరంపూడి వెంకట్రావు, చావా రమేష్, ఓలేటి శ్రీహరి, పాకలపాటి మల్లికా ర్జున్, గోల్డ్ స్పాట్ యూనియన్ నాయకులు, హమాలి, ఆటో, రిక్షా, ఆర్టీసీ, టింబర్ డిపో, మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

**టీయూసీఐ లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమిద్దాం...**

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కాకర్లపల్లి, రుద్రాక్షపల్లి, సత్తు పల్లి, సింగరేణిలో మేడే వేడుకలు జరిగాయి. జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ మాట్లా డుతూ, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తోందని, లేబర్ కోడ్స్ ద్వారా పని గంటలు పెంచి, సమ్మె హక్కును కాలరాస్తున్నారని విమర్శిం చారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, పనికి తగిన ప్రతిఫలం కోసం పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో టియుసిఐ హమాలి, సింగరేణి వర్కర్స్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

**- వాడా వాడలా ఎర్ర జెండా రెపరెపలు**
**- చికాగో అమరుల స్ఫూర్తితో**
**- హక్కులను కాపాడుకోవాలి**



**ప్రజాపక్షం/పాల్వంచ :** పాల్వంచ పట్టణ, మండల వ్యాప్తంగా సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో శుక్రవారం 141వ, మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాడవాడలా ఎర్రజెండా రెపరెపలాడాయి. ఈ సందర్భంగా ఏఐటియుసి, ప్రజా సంఘాల కార్యాలయాలు, అడ్డాల వద్ద సిపిఐ పట్టణ, మండల కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబ, వీసంశెట్టి పూర్ణచందర్‌రావులు అరుణ పతా కాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చికాగో అమర వీరుల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై పోరాడి, హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టుబ్ల రాహుల్, కార్పొరేటర్లు వీసంశెట్ట విశ్వేశ్వర్‌రావు, గుర్రం వెంకటేశ్వర్లు, నామా కీర్తి, నునావత్ శ్యామల, గొర్లె అన్నపూర్ణ, జిల్లా సమితి సభ్యులు గుండాల నాగరాజు, డి. సుధాకర్, వీ. పద్మజ, అన్నా రపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, వరక అజిత్, నాయకులు శనగా రపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి సునీల్, వల్లపు యాకయ్య, మన్నెం వెంకన్న, జకరయ్య, వైఎస్. గిరి, కోరె క్రిష్ణ, శెట్టి చేరాలు, ఎస్‌ఏ. రహమాన్, గౌస్‌పాషా, అహ్మద్ జానీ, కరీం, గొర్లె నరేష్, నామా నవీన్, బిక్కులాల్, క్రిష్ణ, గంగపురి వెంకన్న, శివరామ క్రిష్ణ, దుర్గా, నాగలక్ష్మి, నాగమణి, రవి, సత్యనారాయణ, రామాచారి, రామక్రిష్ణ, సురేష్, గోపి, పున్నారావు, రాము, వెంకటబాబు, అమీర్, నాగేశ్వరరావు, రవి, అల్లి వెంకటేశ్వర్లు, హెచ్. వెంకన్న, నారపోగు రామయ్య, ఆది నారాయణ, ఈసం రవి, వేములపల్లి శ్రీనివాసరావు, కోటి తిరుపతయ్య, జక్కుల సురేష్, బానోత్ రవి, భుక్యా రమేష్, తవిశ లగూడెం సర్పంచ్ గరిగ రమేష్, లావుడియా చందూలాల్, జరుపుల మోహన్, బదావత్ శ్రీను, బానోత్ రంజిత్, శ్రీను, సాయిలి శ్రీను, చంచ లపురి శ్రీను, మేకా రాంబాబు, సంగం సర్పంచ్ బానోత్ రవి, ఆవుల సతీష్, ప్రభాత్‌నగర్ సర్పంచ్ నిషారాణి, ఉపేందర్‌రెడ్డి, పునుకుల సర్పంచ్ క్రిష్ణవేణి, గుగులోత్ రాములు, శ్రీనివాస్, కొంగర అప్పారావు, ఎస్‌కే. ఖాసీం, చిల్లా క్రిష్ణ, ముగితె వెంకన్న, ముత్యం, ఉంద్రాతి రవి, కారెగట్టు సర్పంచ్ వట్టం బాబూరావు, కోరం చంద్రశేఖర్, బానోత్ మోహన్, మందెరికలపాడు సర్పంచ్ బానోత్ లక్ష్మి, అమృతరావు, స్వర్ణ లత, రేగులగూడెం సర్పంచ్ కురసం రాములు, రమేష్, సమ్మయ్య, సత్యం, రాందాస్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 141వ మేడే వేడుకలు

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు మండలంలో సిపిఐ ఆధ్వ ర్యంలో ఘనంగా 141వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో శాఖల వారిగా జెండాలను ఎగరవే శారు. మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి సప్పం నాగేశ్వర రావు జెండాను ఎగరవేశారు. సారపాక పట్టణ కార్యదర్శి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు తాపీ మేస్త్రీ అడ్డాలో జెండా ఎగరవే యగా, 6వ వార్డు సభ్యురాలు భూక్యా హైమా వతి బస్టాండ్ సెంటర్‌లో, 7వ వార్డు సభ్యులు గుగులోత్ భీమా కపర్తి భవనంపై జెండా ఆవిష్క రించారు. భాస్కర్‌నగర్ శాఖ కార్యదర్శి వంకాయలపాటి నాగేశ్వరరావు సిపిఐ కార్యాలయం వద్ద జెండా ఎగరవే శారు. కోటమర్తి శ్రీనివాస్, గంట నరసరావు, కనితి లక్ష్మి , వీర సీత మ్మలు ఇతర కేంద్రాల్లో జెండాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చికాగోలో ఎనిమిదిగ గంటల పని దినం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన కార్మిక అమరవీరుల త్యాగాలను స్మరిం చుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ఎంవి చిరంజీవిరావు, కే నాగేశ్వర రావు, గ్యాగయ్య, ఏఐవైఎఫ్ నాయకులు సుమంత్, వినోద్, రవితేజ, భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు, రాసమల్ల శివ, నరేంద్ర, శ్రీనివాస్, తాపీ మేస్త్రీలు, ప్లంబర్లు, పెయింటర్లు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉజ్వల భవిష్యత్‌కు బాల భరోసా ఒక వరం

**- కలెక్టర అంకిత్**



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** ఉజ్వల భవిష్యత్‌కు బాలభరోసా కార్యక్రమం ఒక వరమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. రామవరంలోని మాతశిశు సంరక్షణ కేంద్రంలో జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనీనా అధ్యక్షతన జిల్లా స్థాయి బాల భరోసా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ బాల భరోసా కార్యక్రమం ద్వారా చిన్నారుల భవిష్యత్‌కు భరోసా కల్పించాలన్నారు. చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా వారి ఎదుగుదలలో తలెత్తే లోపాలను ముందుస్తుగా గుర్తించి సరైన వైద్యం అందించడం ద్వారా వారి పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 2061 కేంద్రాల్లో పిల్లల ఆరోగ్య గుర్తింపులో భాగంగా 60వేల మంది చిన్నారులకు ఆన్‌లైన్ పోర్టల్లో వివ రాలు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా తెలి పారు. బేటీ బచావో కార్యక్రమంలో భాగంగా భేటీ జన్మోత్సవ్ నిర్వహించి నెలలోపు పిల్ల లకు కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య సిబ్బంది డా. ప్రతాప్, డా. వినోద్, నాగభూషణం, పి. సంపత్, సిడిపిఓలు లక్ష్మి ప్రసన్న, వెంకటరమణ, సూపర్వైజర్లు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల పరిరక్షణ దినంగా 141వ మే డే ను జరుపుకోవాలి

**- మండలంలో ఘనంగా 141వ మేడే వేడుకలు**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/చుంచుపల్లి :** కార్మిక హక్కుల, చట్టాల పరి రక్షణ దినంగా ఈ 141వ మే డే వేడుకలను జరుపుకో వాలని సిపిఐ జిల్లా కార్య దర్శి సాబీర్ పాషా అన్నారు. 141వ మే డే వేడుకల్లో భాగంగా శుక్రవారం చుంచుపల్లి మండలంలోని బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన సిపిఐ స్థూపం, జెండా ఆవిష్కరణలకు ఆయన హాజరై మాట్లాడారు. తద నంతరం చుంచుపల్లి తండాలో, మార్బుల్ హమాలీ సంఘం, సారయ్య కాలనీ, ఏఐటి యుసి ఆటో వర్కర్స్ యూనియన్, విద్యానగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు, మిఠాయిపొట్లం ప్రక్కన ఉన్న సిపిఐ స్థూపంల వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు అమెరికాలోని చికాగో నగ రంలో 1866 మే 1వ తేదీన కార్మికులు పెద్దఎత్తున ఉద్యమించి రక్తతర్పనాలతో వారి రక్తంతో చారిత్రాత్మక కార్మిక చట్టాలైన పనిదినాలు సాధించారు. ఆ త్యాగాన్ని మన ఎన్నడూ మరువలేము కానీ నేడు కేంద్ర ప్రభుత్వం అట్టి చట్టాలను కాలరాసి అదానీ, అంబానీలకు అప్పజెప్తుతున్న నేపథ్యంలో సామాన్య ప్రజలు, దిగువ మధ్యతరగతి ప్రజల యొక్క మెరుగైన బతుకుల కోసం సాగే సంఘర్షణకు, ప్రతిఘటనకు నిదర్శనంగా, కార్మిక హక్కుల, చట్టాల పరిరక్షణ దినంగా ఈ మేడే ను జరపాలని సిపిఐ పార్టీ నిర్ణయించిందని అన్నారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాశి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళీ, కందుల భాస్కర్, పాలమూరి శ్రీనివాస్, షాహీన్, సిపిఐ పార్టీ కార్పొరేటర్లు, పంచాయతీ వార్డు మెంబర్లు, సిపిఐ శ్రేణులు, మహిళా సంఘ నేతలు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే హక్కులు సొంతం

**చికాగో స్ఫూర్తితో ఉద్యమించాలి - రావులపల్లి రవికుమార్**



**ప్రజాపక్షం/భద్రాచలం :** పోరాటాలతోనే హక్కులు సొంతమవుతాయని, చికాగో పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార అన్నారు. శుక్రవారం 141వ మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో సిపిఐ, ఏఐటియూసి, ప్రజా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్రజెం డాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికాగో నగరంలో కార్మికుల రక్తం చిందించి సాధించుకున్న జెండా ఈ ఎర్రజెండా అన్నారు. 8 గం.ల పనిదినాల కోసం వీరోచిక పోరాటాన్ని సాగించి ప్రాణతర్పణం చేయడంతోనే కార్మికుల హక్కులు సాధించ బడ్డాయని చెప్పారు. అనంతరం భద్రాద్రి మినరల్ వాటర్ ప్లాంట్ ఎదురుగా సిపిఐ నాయ కులు మీసాల భాస్కర్ రావు, అంబేద్కర సెంటర్లో ఎస్‌విఎస్ నాయుడు, కారు, ఆటో స్టాండ్, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ప్రాంగణంలో మే డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్ర మంలో నాయకులు మారెడ్డి శివాజీ, కంభమెట్టు శ్రీనివాస్, ఏపూరి వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు, నరేష్, రామారావు, వెంకన్న, కుమారి, చాడ శోభన్, సీతారామరాజు, కరు ణకుమారి, సాయిరామ్, చిట్టిబాబు తో పాటు పాల్గొన్నారు.

**దుమ్ముగూడెంలో :** దుమ్ముగూడెం మండలంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పెద్ద కమలాపురం, ఆర్లగూడెం, బి కొత్త గూడెం, బండారుగూడెం, తూరుబాక, నర్సాపురం, దంతెనం,రేగుబల్లి, గంగోలు, లక్ష్మీన గరం తదితర గ్రామాల్లో ఎర్రజెండాలను నాయకులు ఎగురవేశారు. ఈ సందర్భంగా రావు లపల్లి రవికుమార్ మాట్లాడుతూ చికాలో చిందిన రక్తం సాక్షిగా ఇది కార్మికులు హక్కుల సాధన కోసం ఉద్యమించాలన్నారు. బిజేపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడి విధానాలకు వ్యతిరేకంగా ఐఖ్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లోజు వేణు, తాటిపూడిరమేష్, రామిరెడ్డి, మంద పాటి సుధాకర రెడ్డి, రామిరెడ్డి, సర్పంచ్‌లు పాయం వెంకటేశ్వర్లు, కుంజా ప్రమీల, అజ్మీర శైలజ, కనక రత్నం, ఉప సర్పంచ్‌లు అనిత, నాగేశ్వరరావుతో పాటు లక్ష్మ య్య, అమర వాది శంకర్, కుంజా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు







**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** 141వ మేడేను పురస్కరించుకుని ఏఐటియుసి ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మేడే సందర్భంగా నూతన కార్పోరేషన్ కార్యాలయం ఎదురుగా ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు, కార్పొరేటర్ బిజి క్లైమెంట్ జెండాను ఆవిష్కరించారు. గాంధీచౌక్ వద్ద సిండికేట్ హమాలీ కార్మికులు ఏర్పాటు చేసిన వేడుకల్లో రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. బస్‌డిపో ఎదురుగా ఏర్పాటు చేసిన జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు ఆవిష్కరించారు. ఇండస్ట్రీయల్ ఏరియా గ్రానైట్ కార్మికులు, జెడ్పి సెంటర్ పెయింటింగ్ కార్మికులు ఏర్పాటు చేసిన జెండాలను జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, బ్యాంకు ఉద్యోగులు ఏర్పాటు చేసిన జెండాను రాష్ట్ర నాయకులు కనకం జనార్ధన్ ఆవిష్కరించారు. బిఎస్ఎన్ఎల్ వద్ద రాష్ట్ర నాయకులు నాంచారయ్య ఆవిష్కరించారు. కొత్త బస్టాండ్ ఎదురుగా జెండాను జిల్లా ఉపాధ్యక్షులు పేరబోయిన మోహన్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో ఎనిమిది గంటల పని విధానానికై పోరాడి సాధించుకున్నారని తెలిపారు. అట్టి హక్కులను ప్రస్తుత పాలకులు కాలరాస్తున్నారన్నారు.1889 వరకు ఎనిమిది గంటల పని విధానం కోసం పోరాటాలు ప్రపంచ వ్యాప్తంగా సాగిందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్లు, పెట్టుబడిదారులు, వ్యాపారులకు అనుకూలంగా ఉంటూ కార్మిక హక్కులను కాలరాస్తున్నారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసి నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించడం తగదన్నారు. నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాటి అప్పారావు, ఎండి జాకీరుద్దీన్, జిల్లా సమితి సభ్యులు నకిరికంటి కృష్ణ, బుర్రి ఉపేందర్, మహేష్, శోభన్‌బాబు, రాంబాబు, సిండికేట్ హమాలీ శ్రీను, రమేష్, పెయింటర్స్ యూనియన్ నాయకులు గోపి, దేవా, శ్రీను, బిఎస్ఎన్ఎల్ నాయకులు దుర్గారావు, నాగేశ్వరరావు, ఆర్టిసి యూనియన్ నాయకులు బిఎస్‌రెడ్డి, జిఎస్‌రావు, బివిరెడ్డి, బుచ్చిబాబు, ఏఐబిఏ నాయకులు నాగేంద్రబాబు, రామకృష్ణ, ఆటో యూనియన్ నాయకులు రాయల శ్రీను, మేనయ్య, అనూష, నాగమణి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజుల్లో మొక్కజొన్నలు గోదాంకు తరలిస్తాం

**రైతులు ఆందోళన చెందొద్దు : కలెక్టర్**



**ప్రజాపక్షం/చింతకాని :** మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి కాటాలు వేసిన మొక్కజొన్న బస్తాలు మూడు రోజుల్లో గోదాముకు తరలిస్తామని రైతులు ఆందోళన చెందవద్దని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రైతులకు సూచించారు. శుక్రవారం నాగులవంచ మొక్జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. కాటాలు వేసి 15 రోజులు గడుస్తున్నా బస్తాలు తరలించడం లేదని దీంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని , రాత్రిళ్లు సైతం కలాల వద్దే కాపలా కాయల్సిన పరిస్థితి ఎదురవుతుందని కలెక్టర్ దృష్టికి సమస్యలు తీసుకెళ్ళారు. మొక్కజొన్న రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సైతం ఆదేశాలు ఇచ్చారని మూడు రోజుల్లోపై బస్తాలు తరలిస్తామని రైతులు అధైర్య పడవద్దన్నారు. కలెక్టర్ వెంట మార్క్‌ఫెడ్ డీఎం శ్యాంకుమార్, మార్కెటింగ్ శాఖ అధికారి అలీం, తహసీల్దార్ బాబ్జీప్రసాద్, గిర్ధావర్ ఏకవీర, జీపీవోలు, సహకార సంఘం సిఈవో యాలమూడి శ్రీనివాసరావు ఉన్నారు.

# పౌష్టికాహారం తీసుకోండి.. ఆరోగ్యం కాపాడుకోండి

**తనికెళ్ల సర్పంచ్ గడల కళావతి**



**ప్రజాపక్షం/కొణిజర్ల :** గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తనికెళ్ల సర్పంచ్ గడల కళావతి అన్నారు. మండల పరిదిలోని తనికెళ్ల అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు గర్భిణీలు పౌష్టికాహారం సరైనంతగా తీసుకోకపోతే ఆప్రభావం కడుపులోని పిండంపై పడి పిండం ఎదుగుదలకు ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పల్లని పిచ్చమ్మ, వార్డు సబ్యులు బాసా వెంకటేశ్వర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షపాతి కెసిఆర్

**-మేడే వేడుకల్లో మాజీ మంత్రి పువ్వాడ**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** బిఆర్ఎస్ హయాంలో కేసిఆర్ పదేళ్ల పాలనలో కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి కార్మికుల పక్షపాతిగా నిలిచారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. 141వ మేడేను పురస్కరించుకుని బిఆర్‌టియు నాయకులు పాషా, సత్తార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం రైతు బజార్ ఆటో అడ్డా నందు ఏర్పాటు చేసిన బిఆర్‌టియు జెండాను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో కష్టపడి అన్ని దేశాల్లో లక్షలాదిగా కార్మికులు ఉద్యమాలు చేసి సాధించుకున్నది మేడే అని తెలిపారు. అనేక రంగాల్లో కార్మికులు తమ చెమటను చిందించి పని చేస్తున్నారని దేశ, రాష్ట్ర, మానవ ప్రగతికి కార్మికులు ఎంతో ముఖ్యమని కార్మికులు పని చేయడం ఆపేస్తే మొత్తం ప్రపంచం స్తంభిస్తుందన్నారు. కార్మికుల త్యాగాలు వారి కష్టాలను యావత్ సమాజం గుర్తించాలన్నారు. కేసిఆర్ పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. కార్మికుల వెల్ఫేర్ బోర్డు ద్వారా అనేక విధాలుగా ఆదుకున్నారని పొరపాటున కార్మికుడు చనిపోతే, గాయపడితే పిల్లల చదువు, పెళ్లిళ్లకు వెల్ఫేర్ బోర్డు ద్వారా సాయం అందించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రామికులు, కష్టజీవుల కష్టాలను పట్టించుకనే నాథుడే కరువయ్యారన్నారు. బిఆర్‌టియు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు నిర్వహించాలని కార్మికులకు అండగా బిఆర్ఎస్ పార్ట ఎల్లవేళల ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, నాయకులు పగడాల నాగరాజు, కార్పొరేటర్ జ్యోతిరెడ్డి, బిక్కసాని జశ్వంత్, ఖమర్, తాజుద్దీన్, బత్తుల మురళి, గొల్లపూడి రాంప్రసాద్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అమరజీవి కొంగర అప్పయ్య వర్ధంతి



**ప్రజాపక్షం/ బోనకల్ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ కొంగర అప్పయ్య 28వ వర్ధంతి కార్యక్రమాన్ని బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం 5గంటలకు నిర్వహించనున్నట్లు సిపిఐ మండల కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరుల పాల్గొంటారని, సకాలంలో పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు కార్యక్రమానికి హాజరై విజయతంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు.

# మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్‌ల రద్దుకై ఉద్యమిద్దాం




**ప్రజాపక్షం/ తల్లాడ :** 141 మేడే సందర్భంగా దురాక్రమణ యుద్ధ భారాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై ఉద్యమిద్దామని టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్.లాల్మియా అన్నారు. టియుసిఐ ఆధ్వర్యంలో 141వ మేడే సందర్భంగా స్థానిక రైస్ ఇండస్ట్రీ వద్ద జెండా ఆవిష్కరణ అనంతరం తల్లాడ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చికాగో నగరాన చిందించిన రక్తం కాల్వలై ప్రవహించే నగర వీధుల్లోన జెండలెరుపెక్కినాయని, పోరాడ జెండాలే కదలినాయని, 8గంటల పని దినం అమలు చేయాలని, పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని, పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కావాలని, పెట్టుబడిదారుల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పోరాడిన రోజే మేడే అని అన్నారు. కార్మిక జెండా, ఎర్రజెండా ఔన్నత్యాన్ని చాటుతూ నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ తల్లాడ, ఏన్కూరు సంయుక్త మండల కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) తల్లాడ బ్రాంచ్ కమిటీ అధ్యక్షులు పఠాన్ నాగులమీరా, ధరావత్ రమణ, చాపల రామకృష్ణ, సైదులు, రాఘవ, రమేష్, రామారావు, సంపత్, ప్రసాద్, వెంకన్న తదితరులుపాల్గొన్నారు.

# తనికెళ్లలో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని తనికెళ్ల ఆర్అండ్‌బి మెయిన్‌రోడ్డు ప్రక్కన శుక్రవారం మేడే సందర్భంగా పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తనికెళ్ల సర్పంచ్ గడల కళావతి ప్రారంబించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు తనికెళ్ల నుంచి చుట్టుప్రక్కల గ్రామాలైన తుమ్మలపల్లి, గణేశ్వరం, బోడియాతండా, అన్నవరం, రామనర్సయ్యనగర్ తదితర గ్రామాలకు చెందిన ప్రజలు ఇక్కడనుంచి ఆటోలద్వారా గ్రామాలకు చేరుకుంటారని విపరీతంగా ఎండలు మండుతున్నందున ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తనికెళ్ల సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి, కొణిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్‌రావు, లేడిబోయిన గోపాల్‌రావు, కొణపర్తి విష్ణుమూర్తి, వార్డుమెంబర్లు లేడిబోయిన సైదులు, బెజవాడ రాంబాబు, బాసా వెంకటేశ్వర్లు, బాణోత్ రామయ్య, నాయకులు పిన్నం పుల్లయ్య ఆకుతోట మంగపతిరావు, పెదమళ్ల రత్తమయ్య, పసుమర్తి శంకర్‌రావు, పొట్లపల్లి నరేష్, చిలకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తపాలా కార్యాలయం వద్ద మేడే



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఎన్ఎఫ్‌పిఈ ఆధ్వర్యంలో మేడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 141వ మేడే సందర్భంగా ఎన్ఎఫ్‌పిఈ అరుణ పతాకాన్ని రాష్ట్ర నాయకులు లెనిన్ శ్రీనివాస్, పెరుగు నాగేశ్వరరావు, ఎస్‌వి రావు లు ఎగురవేశారు. ఈ సందర్భంగా లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం పట్టించుకోకుండా కార్మికుల హక్కులను హరించే కొత్త చట్టాలను తీసువచ్చి కార్మిక శ్రామిక వర్గాన్ని మోడీ ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బి. రవీందర్, బండి సతీష్, సురేష్, అబ్దుల్, ఆది, రాధాకృష్ణ, వెంకన్న, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** 141వ ప్రపంచ కార్మికుల దినోత్సవం(మే డే) సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం అశ్వారావుపేటలోని సిపిఐ నియోజకవర్గ కార్యాలయం సయ్యద్ మియాజాని భవన్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అమరజీవి కామ్రేడ్ మియాజాని స్థూపం వద్ద సిపిఐ జిల్లా సమితి సభ్యులు గన్నిన రామకృష్ణ సిపిఐ జెండాను ఆవిష్కరించారు. మేడే సందర్భంగా ఆశ్వారావుపేట పట్టణంలోని వివిధ ఎఐటీయూసి అనుబంధ యూనియన్ అడ్డాలు అయిన రింగ్ రోడ్డు ఆటో యూనియన్, భారత్ ఆటో యూనియన్, చికెన్, మటన్ వర్కర్స్ యూనియన్, ట్రాలీ ఆటో యూనియన్, కార్ యూనియన్ తదితర యూనియన్ల అడ్డాల వద్ద, అదేవిధంగా మండలంలోని అన్ని శాఖలలో ఘనంగా మే డే వేడుకలను నిర్వహించి ఎఐయూటీసీ, సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, ఎఐటీయూసి నాయకులు పఠాన్‌జలాల్, అబ్బాస్, చెన్నారావు, దూలం పోసియ్య, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ఎఐటీయూసి, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎరుపెక్కిన ఎదులాపురం...

**- వరంగల్ క్రాస్ రోడ్డులో జెండాను ఆవిష్కరించిన సిపిఐ జాతీయ నాయకుడు నారాయణ**
**- ఎర్రజెండాల రెపరెపల నడుమ భారీ బైక్ ర్యాలీ**









**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్:** ఖమ్మం రూరల్ మండలంలోని ఎదులాపురం మున్సిపాలిటీ 141 వ (అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం) మే డే సందర్భంగా శుక్రవారం ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. ఇక్కడి సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా తొలుత 28వ వార్డులోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల దండి భాస్కర్ సర్కిల్ పైలాన్ వద్ద ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జాతీయ నాయకుడు కే. నారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చికాగో నగరంలో కార్మికుల పోరాటాలకు చిహ్నంగా ఎర్రజెండా అవతరించిందని, అప్పటి నుంచి నేటి వరకు కార్మిక హక్కుల కోసం ఇది ప్రేరణగా నిలుస్తోందన్నారు. మే డే కార్మికుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. వరంగల్ క్రాస్ రోడ్డులో ప్రారంభమైన ర్యాలీ శ్రీరామ్నగర్, మారుతీనగర్, ఆదిత్యనగర్, ఎదులాపురం మీదుగా సత్యనారాయణపురం చేరుకుని, అక్కడి నుంచి ఇందిరమ్మ కాలనీ మీదుగా చిన్న తండా వద్ద ముగిసింది. చిన్న తండాలో ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. అలాగే పలు కూడలిలో ఏర్పాటు చేసిన జండాలను పలువురు నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు బానోతు రామ్ కోటి, చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, ఐ ఏ ఎల్ జాతీయ సమితి సభ్యుడు ఓరుగంటి శేషగిరి, కౌన్సిలర్లు దండి రంగారావు, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, దండి శ్రీజ,28, 29, 30, 32, 25 డివిజన్ల సిపిఐ సెక్రటరీలు వెంపటి రాము, లగిశెట్టి రమేష్, బియ్యాల రాజు, నాగరాజు, మున్సిపాలిటీ నాయకులు, ఏఐవైఎఫ్ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేబిఆర్‌నగర్‌లో దొంగల భయం...

**- కర్రలు పట్టుకొని రాత్రిపూట కాలనీవాసుల గస్తీ**
**- పోలీసులు పెట్రోలింగ్ పెంచాలని డిమాండ్**





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని 5వ వార్డులో గల కేబిఆర్‌నగర్ కాలనీవాసులు దొంగల భయంతో బెంబేలెత్తుతున్నారు. దీంతో వారే స్వయంగా కర్రలు పట్టుకొని కాలనీ రక్షణ కోసం రాత్రిపూట గస్తీ కాస్తున్నారు. ఎప్పుడైనా దొంగలు దాడికి దిగుతారేమోనన్న భయంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం...నాలుగు రోజుల క్రితం రాత్రి సుమారు 12:30గంటల సమయంలో గుర్తుతెలీని వ్యక్తులు కాలనీలో అనుమానస్పదంగా సంచరించారు. ఈ సమయంలో ఉపేందర్ అనే వ్యక్తి ఇంటి నుంచి బైటకు రావడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే వారి చేతిలో పెద్ద రాడ్లు ఉన్నట్లు గుర్తించాడు. అనంతరం కాలనీవాసులకు తెలియజేడంతో వారు అప్రమత్తమయ్యి పోలీసులకు సమాచారం అందించారు. హుటహుటిన ఘటన స్థలికి చేరుకున్న పోలీసులను పరిస్థితిని పరిశీలించారు. తాజాగా గురువారం రాత్రి మళ్లీ 1గంట సమయంలో కొంతమంది అనుమానాస్పదంగా సంచరిస్తుండటాన్ని ఓ కాలనీవాసి గమనించాడు. ఈ విషయం తెలిసిన వెంటనే కాలనీవాసులు మరింత అప్రమత్తమయ్యి గస్తీ కాశారు. ఇటీవల చోరీ యత్నాలు జరుగుతన్నాయనే వార్తల నేపథ్యంలో కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు రాత్రివేళల్లో బయటకు రావడానికి వెనుకంజ వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాలనీలో భద్రతా చర్యలు పెంచాలని, రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్‌ను క్రమం తప్పకుండా నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఏదులా'పురం' కమిషనర్‌గా ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపలిటీ కమిషనర్గా ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి పెద్దతండాలోని కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కమిషనర్ మున్వర్‌అలీ రాష్ట్ర మున్సిపల్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. నల్గొండ జిల్లా ఆలియా కమిషనర్‌గా ఉన్న శ్రీనివాస్‌రెడ్డి ఇక్కడికి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా నూతన కమిషనర్‌ను వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు అనంతరం కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్ దివాకర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనితను మర్యాదపూర్వకంగా కలిశారు.తొలుత బాధ్యతలు స్వీకరించే ముందు మారెమ్మగుడిలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాటం కొనసాగాలి

**-కాంట్రాక్ట్ కార్మికుల న్యాయ డిమాండ్లకు పూర్తి మద్దతు**
**-ఐటీసీ సారపాకలో 37వ రోజు దీక్షకు బీఆర్ఎస్ సంఘీభావం**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాటం కొనసాగాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పినపాక మాజీ ఎంఎల్‌ఏ రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం ఐటీసీ సారపాకలో కాంట్రాక్ట్ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 37వ రోజుకు చేరిన సందర్భంగా, ప్రపంచ కార్మికుల దినోత్సవం నాడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి, తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పినపాక మాజీ ఎంఎల్‌ఏ రేగా కాంతారావు, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి, నాగినేనిప్రోలురెడ్డిపాలెం సర్పంచ్ సరోజ రాందాస్, బీఆర్ఎస్ మండల నాయకులు దీక్షా శిబిరానికి చేరుకుని కార్మికులతో మమేకమయ్యారు. ఈసందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ మేడే రోజు కార్మికుల పోరాట చరిత్రను గుర్తు చేసే రోజు మాత్రమే కాదు, వారి కష్టానికి గౌరవం చెల్లించే రోజు అని, ఈ రోజు కూడా కాంట్రాక్ట్ కార్మికులు తమ హక్కుల కోసం రోడ్ల పైకి రావాల్సిన పరిస్థితి ఉండటం బాధాకరమని అన్నారు. కార్మికుల సమస్యలు కేవలం ఆర్థిక సమస్యలు కావు , అవి వారి కుటుంబాల భవిష్యత్తుకు సంబంధించినవి, అందుకే బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ కార్మికుల పక్షాన నిలుస్తుందని అన్నారు. అనంతరం మాజీ ఎంఎల్‌ఏ రేగా కాంతారావు మాట్లాడుతూ ఈ దీక్షలో కూర్చున్న ప్రతి కార్మికుడి వెనుక ఒక కుటుంబం ఉందని, వారి ఆశలు, వారి బతుకు ఉన్నాయన్నారు. న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు ఈ పోరాట ఆడకూడదని, కార్మికులు ఐక్యతే వారి బలమని అన్నారు. కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ దీక్షలో జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో కన్వీనర్ సానికొమ్ము రామచంద్రారెడ్డి, శ్రమశక్తి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(బీఆర్‌టీయూ)అధ్యక్షులు కుందూరు పెద్దిరెడ్డి, జనరల్ సెక్రటరీ సింగరపు సతీష్, జేఏసీ సభ్యులు మేకల శేషమ్మ, రామిశెట్టి లక్ష్మి, కోడూరు శ్రీనివాసరావు, చుక్కపల్లి బాలాజీ, వీరంరెడ్డి సీతారామిరెడ్డి, గల్లా ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. దీక్షలో పాల్గొన్న కార్మికులకు నాయకులు పూలమాలలు వేసి సంఘీభావం తెలుపగా, మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధన కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా మేడే వేడుకలు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలం లోని వివిధ గ్రామాలలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీలు, ఆయా ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండాలను ఎగురవేశారు. మండల కేంద్రంలో పలు యూనియన్లు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బోదులబండ లో చింతలపాటి భాస్కర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పైనంపల్లి, రాజేశ్వరపురం, బోదులబండ, అనాసాగారం, చెరువుమాధారం తదితర గ్రామాలలో కార్యక్రమం ను నిర్వహించారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, గోపి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక జన గుండె చప్పుడు మేడే...




**ప్రజాపక్షం/జూలూరుపాడు:** మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా దేశంలోని సమస్త కార్మికులు, కూలీలు, ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు మరియు నిరుద్యోగ యువత కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ పిలుపునిచ్చారు. జూలూరుపాడు మండల వ్యాప్తంగా సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 141వ మేడేను ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ కాలనీ, పాపకొల్లు ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్మిక జెండాను సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు ఎస్ కే నాగుల్ మీరా, యలంకి మధు, గుండె పిన్ని మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, గార్లపాటి వీరభద్రం, చెరుకుమల్ల రాజేశ్వరరావు, యాస రోశయ్య, అనుమల అశోక్, గుడిమెట్ల సీతయ్య, కంచర్ల రాఘవేంద్రరావు, ఎస్కే కరిముల్లా, సిలివేరి నరసింహారావు, నిమ్మటూరి లచ్చయ్య, పత్తిపాటి మహేష్, కొండా వీరయ్య తాత నరసింహారావు, పొన్నెకంటి వెంకటేశ్వరరావు, పాలెపు ప్రభాకర్, చాట్ల రామనాథం, హలావత్ భద్రూ, వల్లమల సామేలు, చీమకుర్తి సంతోష్, ఊడల శ్రీనివాస్ కొట్టి శ్రీనివాసరావు, సట్టు రామారావు, గుగులోతూ కీర్య, శ్రీనివాస్ గౌడ్, బడుగు వీరస్వామి, బరగడ రమేష్, పసుపులేటి పవన్, కల్లోజి నరసింహారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ పాల్గొన్నారు.

# శ్రమదోపిడీ లేని సమాజం కోసం పోరాడాలి

**- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సీతారాములు**




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం మేడే వేడుకలు అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో సిపిఐ జెండాను ఆవిష్కరించి, కార్మిక అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు. కార్మిక చట్టాల్లో తీసుకొస్తున్న మార్పులు శ్రామిక వర్గానికి గొడ్డలి పెట్టు వంటివని, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు మరియు సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీతారాములు మండిపడ్డారు. ఇప్పటికైనా కార్మికులు ఐక్యంగా ఉండి, హక్కుల రక్షణ కోసం ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణం రాజు, ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్, సహాయ కార్యదర్శి లు భద్రాజీ వేంకటేశ్వరరావు, బాలేబోయిన వేంకటేశ్వర్లు, సిపిఐ గ్రామ నాయకులు, వివిధ వృత్తులకు చెందిన కార్మికులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని 141వ మేడే వేడుకలను విజయవంతం చేశారు.

# విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలి

**- తద్వారా శరీరక, మానసిక ఒత్తిడి తగ్గుతుంది**
**- ఐటిడిఏ పిఓ రాహుల్**



**ప్రజాపక్షం/భద్రాచలం :** విద్యార్థులు క్రమం తప్పకుండా నచ్చిన క్రీడలో పాల్గొనడం ద్వారా శారీర, మానసికి ఒత్తిడిని తగ్గించుకోవచ్చని ఐటిడిఏ పిఓ రాహుల్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన విద్యార్థులకు క్రీడల సమ్మర్ కోచింగ్‌లో భాగంగా లాన్‌టెన్నీస్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో మెలుకువలు నేర్చుకునేందుకు ఇలాంటి క్యాంపులు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. సంబంధిత పిడిలు ప్రతీ రోజూ విద్యార్థులకు నచ్చిన క్రీడలతో పాటు లాన్ టెన్నీస్ క్రీడలో పాల్గొనేలా చూడాలన్నారు. క్రీడల్లో మెళుకువలు తెలుసుకుని చక్కటి తర్ఫీదు పొందింతే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో గోపాలరావు, సంపత్, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

